18వ వసంతంలోకి...

నేటి దినపత్రిక

# సూర్య

## ఎన్టీఆర్ - కృష్ణా

గురువారం 5 సెప్టెంబర్ 2024 పేజీలు 8

## వరద బాధితులకు మీరు అండగా నిలవచ్చు

**విజయవాడ, మేజర్ న్యూస్ :** వరద ప్రభావిత ప్రజలను ఆదుకునేందుకు మానవతా దృక్పథంతో విరివిగా విరాళాలు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపు మేరకు అనేకమంది ముందుకొస్తున్నారు. దాతలు విరాళాలు అందించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బ్యాంకు ఖాతా నెంబర్‌ను, అదేవిధంగా డిజిటల్ ప్లాట్ఫామ్ క్యూఆర్ కోడ్ ను అందుబాటులోకి తెచ్చింది. వీటి ద్వారా ఎవరైనా సహాయం అందించి వరద

2లో

UPI Payments

UPI 68893701@ubin — Merchant Name : C M RELIEF FUND - Govt. of AP — UPI ID : 68893701@ubin

UPI apcmrf@sbi — Merchant Name : C M RELIEF FUND - Govt. of AP — UPI ID : apcmrelief@andb



నాలుగవ రోజూ వరద ప్రభావిత ప్రాంతాల్లో

## సీఎం చంద్రబాబు పర్యటన

బాధితుల ఇళ్ల వద్దకే వెళ్లి సీఎం నారా చంద్రబాబు నాయుడు ధైర్యం చెప్పారు. ప్రభుత్వం నుండి అందుతున్న సాయంపై బాధితులనే చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. ఆహారం, నీళ్లు, పాలు, పండ్లు తమకు అందాయని బాధితులు సీఎంకు తెలిపారు. రేపటి నుండి నిత్యవసర సరుకులు అందిస్తామని, పరిస్థితులు చక్కదిద్దిన తరువాతే విజయ వాడ నుండి కదులుతానని బాధితులకు సీఎం చంద్ర బాబు భరోసా ఇచ్చారు. ఇప్పటికీ తీవ్రత ఉన్న కొన్ని ప్రాంతాల్లో వరద నీరు ఉండటంతో జేసీబీపైనే తిరిగారు.

(విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్)

# సమర్ధవంతంగా పనిచేస్తున్నాం





**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** అధికారంలోకి వచ్చి 100 రోజులు కూడా కాలేదని, అయినప్పటికీ సమర్ధవంతంగా పనిచేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న పరిస్థితులు, గ్రామాల్లో తాగునీటి సరఫరా, ఆహారం సరఫరా, పారిశుధ్య నిర్వహణపై అధికారులతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బుధవారం తాడేపల్లిలోని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి కమిషనర్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్కర పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటోందని, సీఎం చంద్రబాబు యొక్క పరిపాలన అనుభవమే ఇప్పుడు బాగా పనిచేస్తోందన్నారు. హుదూద్ సమయంలాగానే సీఎం చంద్రబాబు రాత్రి, పగలు తేడాలేకుండా పని చేస్తున్నారని, ఇటువంటి విపత్తులను ఎదుర్కొనటానికి చంద్రబాబు అనుభవం చాలా ఉపయోగపడుతుందన్నారు. సీఎం చంద్రబాబు ఈ వయస్సులో కూడా బుల్డోజర్లు ఎక్కి మరీ సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో రాష్ట్రానికి అభయం ఉంటుందన్నారు. తాను సహాయక చర్యల్లో కనిపించడం లేదని గత ప్రభుత్వ నేతలు విమర్శలు చేస్తున్నారని, తాను బయటకు వస్తే సహాయక చర్యలకు ఆటంకం కలుగుతుందని, ఇంకా ఎవరైనా నన్ను విమర్శించే వాళ్లు ఉంటే తనతో పాటు బయటకు రావాలని ఆయన సూచించారు.

మిగతా 2లో

- రాత్రి, పగలు తేడాలేకుండా పని చేస్తున్నారు సీఎం చంద్రబాబు
- ఆయన పరిపాలన అనుభవమే బాగా పనిచేస్తోంది
- పీఎం మోడీ నాయకత్వంలో రాష్ట్రానికి అభయం
- బుడమేరు ఆక్రమణలే విజయవాడకు శాపంగా మారాయి..
- రానున్న 20 ఏళ్లలో కూడా ఎలాంటి ఆక్రమణలు లేకుండా చేస్తాం..
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

# ఇదొక ప్రకృతి వైపరీత్యం

- ఎదుర్కోవడానికి సీఎం సర్వశక్తులు వడ్డారు
- వరద తగ్గగానే జరిగిన నష్టం అంచనా వేస్తాం
- ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది
- రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

**మచిలీపట్నం/తాడిగడప, మేజర్ న్యూస్ :** వరద బాధితులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి హామీ ఇచ్చారు. మంత్రి బుధవారం తాడిగడప మున్సిపాలిటీలో యనమలకుదురు, పెనమలూరు మండలం కరకట్టపై పెదపులిపాక శ్రీనగర్ కాలనీ ప్రాంతాల్లో పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ స్థానిక నాయకులతో కలిసి పర్యటించి మంత్రి ముంపు ప్రాంతాలను పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చరిత్రలో కనీ విని ఎరుగని రీతిలో ప్రకాశం బ్యారేజీ నిర్మించాక ఎన్నడూ ఊహించని విధంగా కృష్ణానదికి వరద రావడం, వేలాది మంది నిరాశ్రయులవడం జరిగిందని, ఇదొక ప్రకృతి వైపరీత్యమని, దీనిని

మిగతా 2లో...





18, 19, 20 డివిజన్లలో

## మంత్రి సంధ్యారాణి పర్యటన

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారీ వర్షాలతో ముంపునకు గురైన విజయవాడలో 18,19,20 డివిజన్లలో స్త్రీ శిశు సంక్షేమం, గిరిజన శాఖా మంత్రి సంధ్యారాణి కలెక్టర్లతో కలసి పర్యటించారు. 18వ డివిజన్ చలసాని నగర్,

2

(మొదటిపేజీ తరువాయి)

## వరద బాధితులకు మీరు అండగా నిలవచ్చు

ప్రభావిత ప్రాంత ప్రజలకు అండగా నిలవచ్చు.

**బ్యాంకు ఖాతా వివరాలు**

SBI A/c name : CMRF
A/c number : 38588079208
Branch: AP Secretariat, Velagapudi.
IFSC code : SBIN0018884
*Union Bank of India*
A/c name : CM Relief Fund
A/c number : 110310100029039
Branch: AP Secretariat, Velagapudi.
IFSC code : UBIN0830798.

CSR (**కార్పొరేట్ సామాజిక బాధ్యత**) కింద విరాళాలు అందించాలనుకుంటే..
SBI - A/C name: Andhrapradesh state Disaster Management.
- A/C number: 00000036897128069.
- Branch: MG Road, Vijayawada.
- IFSC code: SBIN 0016857.

అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి చెక్కుల ద్వారా కూడా సహాయం అందించవచ్చు.

## 18, 19, 20 డివిజన్లలో మంత్రి సంధ్యారాణి పర్యటన



వారధి జంక్షన్, రాణిగారి తోట పర్యటనలో ఇంటింటికీ వెళ్లి, వారికి అల్పాహారం, పాలు, మంచినీరు సౌకర్యాలు కల్పించి మంత్రి స్వయంగా అందించారు. అనంతరం పునరావాస కేంద్రాలలో వున్న వరద బాధితులకు చీర, దుప్పటి, పంచి మొదలైన వస్త్రాలు బాధితులకు మంత్రి సంధ్యారాణి అందించారు. అనారోగ్యంతో ఉన్న పునరావాస కేంద్రాల్లో వరద బాధితులకు ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసే కేంద్రాలను పరిశీలించి,



మందుల కొరత వుంటే సత్వరమే నా దృష్టికి తెలియచేయాలని ఎవ్వరికీ ఏ ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అనంతరం 20వ డివిజన్ గౌతమి నగర్, రణదేవ్ నగర్, నెహ్రూ నగర్ పర్యటనలో కరకట్టకు ఆనుకొని ఉన్న 18, 20 వ డివిజన్ మధ్య 500 పశువులకు దాణా లేకపోవడంతో ఆకలితో అలమటిస్తున్న పశువులకు దాణా ఏర్పాటు చేసి, పాడి రైతులకు దాణా పంపిణీ చేశారు. భవానిపురంలో ఉన్న 300 మంది ముస్లిం యువతకు స్థానిక 19 వ డివిజన్ లో వున్న పాఠశాలను ఏర్పాటు చేసి వారికి భోజనం, మంచినీటి సౌకర్యం కల్పించి అండగా ఉంటాం అధైర్యపడొద్దని మంత్రి సంధ్యారాణి ధైర్యం చెప్పారు.

## నూజివీడులో కూలిన ఇల్లు



**నూజివీడు, మేజర్ న్యూస్:** పట్టణంలోని హాజరయ్యపేట ఇందిరాకాలనీలోని గ్రంథాలయం సమీపంలో ఓ పేదిల్లు కూలిపోవడంతో కుటుంబం మొత్తం రోడ్డున పడ్డామంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో చిన్న ఇల్లు నిర్మించుకొని నివసిస్తున్న కలపాల అంజమ్మకు చెందిన ఇల్లు ఇటీవల సంభవించిన వరదలకు నాని పూర్తిగా కుప్పకూలిపోయింది. ఇంటిలోని బీరువా, మంచం, వంట సామాగ్రి, నిత్యవసర సరుకులు, దుస్తులు వరదల్లో కొట్టుకు పోగా కూలిన పైకప్పు మాత్రమే మిగిలిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. బాధితురాలు అంజమ్మ మాట్లాడుతూ కూలి పనులు చేసి కుటుంబాన్ని పోషించుకునే తమకు నిలువ నీడ లేకుండా ఇల్లు కూలిపోయిందని ఆవేదన వ్యక్తం చేసింది. కుటుంబ సభ్యులు మొత్తం కట్టు బట్టలతో రోడ్డుపై నిలుచున్నామని, ప్రభుత్వం ఆదుకోకుంటే తమకు దిక్కు లేదంటూ వాపోతోంది.

# సమర్థవంతంగా పనిచేస్తున్నాం



(మొదటిపేజీ తరువాయి)

వరద బాధితులకు ఇప్పుడు తన తరపున రూ.కోటి విరాళం ప్రకటించానని, గతంలో హుదూద్ సమయంలో కూడా రూ.50 లక్షలు విరాళం ఇచ్చానన్నారు. వరద బాధితుల కోసం పంచాయతీ రాజ్ ఉద్యోగులు ఒక రోజు జీతం రూ.14 కోట్లు విరాళం అందజేశారని ఆయన తెలియజేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి రూ. కోటి విరాళాన్ని ప్రకటిస్తున్నానన్నారు.

**బుడమేరు ఆక్రమణలే శాపంగా మారాయి**

బుడమేరు 90 శాతం ఆక్రమణలకు గురైందని, ఆ ఆక్రమణలే విజయవాడకు శాపంగా మారాయన్నారు. గత ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టులపై నిర్లక్ష్యం వహించిందని, ఇళ్లు మునిగిపోయే ప్రాంతాల్లో గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇచ్చిందన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల కాలనీలు చాలా వరకు ముంపు ప్రాంతాల్లో ఉన్నాయని, రాష్ట్రంలో రానున్న 20 ఏళ్లలో కూడా ఎలాంటి ఆక్రమణలు లేకుండా చేస్తామన్నారు.

**సహాయక చర్యల్లో పాల్గొంటున్న డిజాస్టర్, పోలీస్ సిబ్బంది**

214 సహాయక శిబిరాలు, 213 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశామని, దేశంలోని రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ ద్వారా ముంపు ప్రాంతాలను గుర్తిస్తున్నామని, ఎక్కడైతే ఆక్రమణలకు గురైనవి కూడా గుర్తించటం జరుగుతుందని, వరద ప్రభావిత ప్రాంతాల్లో డిజాస్టర్, పోలీస్ సిబ్బంది పాల్గొని సహాయక చర్యల్లో పాల్గొంటున్నారన్నారు. మత్స్యకారులకు చెందిన 60 పడవలు దెబ్బతిన్నాయని, 233 కిలోమీటర్ల మేర పంచాయతీరాజ్ రోడ్లు దెబ్బతిన్నాయని, వాటి మరమ్మతులకు నిధులను వెంటనే విడుదల చేస్తున్నామన్నారు. ప్రతి నిమిషం మానిటరింగ్ చేస్తూ వరద ప్రభావిత ప్రాంతాల్లో నిత్యావసర సరుకులు అందిస్తున్నామని, వరదల కారణంగా ఎన్టీఆర్ జిల్లాలోనే అధికంగా నష్టం చేకూరిందని, 6 హెలికాప్టర్ల ద్వారా సహాయక చర్యలు చేపడుతున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 685 పీఆర్ టీమ్స్ ను ఏర్పాటు చేసి వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపడుతున్నామని అంటువ్యాధులు ప్రబలకుండా సూపర్ క్లోరినేషన్ చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. డ్రోన్స్ ద్వారా దాదాపు 8 కేజీల వరకు ఆహారాన్ని వరద బాధితులకు అందిస్తున్నామని, వరద ప్రభావితమైన 400 గ్రామ పంచాయతీలకు ఒక్కొక్క పంచాయితీ రూ.లక్ష చొప్పున వ్యక్తిగతంగా అందచేస్తున్నామన్నారు.

# ఇదొక ప్రకృతి వైపరీత్యం





(మొదటిపేజీ తరువాయి)

ఎదుర్కోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందస్తు ప్రణాళికతో సర్వశక్తులు వడ్డారని అన్నారు. ఆధునిక సాంకేతిక విధానాలను వినియోగించి, ముఖ్యమంత్రి స్వయంగా బుల్డోజర్స్ పై వరద ప్రాంతాల్లో పర్యటించి, ఒక యజ్ఞం లాగా పర్యవేక్షిస్తున్నారని, 200 బోట్లు, 7 హెలికాప్టర్లు, 40 డ్రోన్ లు వినియోగించి ముంపు ప్రాంతాల్లో బాధితులకు ఆహారం, మంచి నీరు సరఫరా చేస్తున్నారని తెలిపారు. బాధితులు తాము సర్వం కోల్పోయామని, ఇంతటి వరద ఎన్నడూ చూడలేదని ఆదుకోవాలని కోరారు. విద్యార్థుల సర్టిఫికెట్లు నడిచి పాడయ్యాయని, కొంతమంది తమ ఇంటి డాక్యుమెంట్లు కూడా తడిసిపాడయ్యాయని మంత్రి దృష్టికి తెచ్చారు. వర్షాలు, వరద తగ్గగానే జరిగిన నష్టం అంచనా వేసి, బాధితులను అన్ని విధాల ఆదుకుంటామన్నారు. ముంపు ప్రాంతాల్లో నీటిని తోడించి, విద్యుత్ పునరుద్ధరణ చర్యలు తీసుకుంటున్నట్లు, పాడైన కరెంటు మీటర్లు స్థానంలో ఉచితంగా కొత్త మీటర్లు అందించడం, పాడైన గృహాలకు మరమ్మత్తులు కూడా చేయించుటకు కృషి చేస్తామన్నారు. ఈరోజు వరద ప్రాంతాల్లో బియ్యం, కందిపప్పు, నూనె వంటి నిత్యావసరాలు బాధితులకు అందించడం జరుగుతుందన్నారు. మానవతా దృక్పథంతో మానవతావాదులు, ఎన్జీవోలు ముందుకు వచ్చి బాధితులకు ఆహారం తాగునీరు సరఫరా చేస్తున్నారని వారి కృషి అభినందనీయమన్నారు. పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ మాట్లాడుతూ వరద ఉధృతి ముందుగానే ఊహించి లోతట్టు ప్రాంతాల వారిని హెచ్చరించడం జరిగిందన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకోవడం జరుగుతుందన్నారు. గృహాలు మునిగి మీటర్లు పాడయ్యాయని, సర్టిఫికెట్లు తడిచి పాడైన విద్యార్థులకు 15 రోజుల్లో సర్టిఫికెట్లు పొందుటకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. కొంతమంది ఇంటి పత్రాలు పాడయ్యాయని తెలుపగా, వాటి నకళ్ళు తీసుకోవడానికి రిజిస్ట్రేషన్ అధికారులకు సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ముంపు ప్రాంతాల్లో బాధితులకు ప్రతి ఇంటికి 25 కేజీల బియ్యం, పంచదార కందిపప్పు అందజేయడం జరుగుతుందన్నారు. స్థానిక నాయకులు మంత్రి వెంట ఉన్నారు.

**కృష్ణలంక,సింగ్ నగర్ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించిన మంత్రి**

ప్రతి వరద బాధితుడికి ఇంటి దగ్గరకే ఆహారం,మంచినీరు, మందులు అందించాలని లని రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన విజయవాడలోని కృష్ణలంక,సింగ్ నగర్ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి వరద భాదితులను పరామర్శించారు. మంత్రి పార్థ సారథి స్వయంగా ట్రాక్టర్ నడిపి సింగ్ నగర్ బాధితుల వద్దకు వెళ్ళి కూరగాయలు,పండ్లు, పాలు,మజ్జిగ,మంచి నీరు,ఆహర పదార్థాలను అందించారు. సింగ్ నగర్లో పరిస్థితులు క్రమేపి మెరుగుపడుతున్నాయని చెప్పారు. భాధితులు దగ్గరికే మంత్రులు, అధికారులు,ప్రజా ప్రతినిధులు సహాయం అంద చేస్తారని మంత్రి బాధితులకు భరోసా కల్పించారు.ఎవరూ అధైర్య పడవద్దని, ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని మంత్రి భరోసా ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వరద సహాయం ప్రతి బాధితుడికి అందచేయటం జరుగుతుందని మంత్రి పార్థ సారధి స్పష్టం చేశారు.

# ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య పనులు వేగవంతం

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** వరద ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పురపాలక శాఖ వేగవంతం చేసింది. వరద నీరు తగ్గిన ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన సిబ్బంది పారిశుధ్య పనులు చేస్తున్నారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 3454 మంది పారిశుధ్య కార్మికులతో పాటు 450 మంది ప్రజారోగ్య విభాగం సిబ్బంది ఉండగా ఇతర మున్సిపాలిటీల నుంచి 5889 మంది పారిశుధ్య కార్మికులను విజయవాడ కు ప్రభుత్వం రప్పించింది. ఈ సాయంత్రం 4 గంటలవరకూ రోడ్లపై చెత్తను తొలగించేందుకు 4498 మంది కార్మికులు విధుల్లో పాల్గొన్నారు. 48 ఫైర్ ఇంజన్ ల ద్వారా వీధుల్లో, ఇళ్లలోకి చేరిన మురుగును సిబ్బంది తొలగిస్తున్నారు.. వీలైనంత త్వరగా సాధారణ పరిస్థితులు తీసుకొచ్చేలా ప్రభుత్వం సహాయక చర్యలు అందిస్తుంది.





# వరద విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలి





**నందిగామ, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ :** వరద విపత్తును జాతీయ విపత్తుగా ప్రకటించాలనీ ముఖ్యమంత్రి వరద సహాయక చర్యల్లో అన్ని రాజకీయ పార్టీల ను భాగస్వామ్యం చేయాలనీ వరద బాధిత కుటుంబాలకు తక్షణ సాయంగా 20 వేలు తక్షణ సహాయం అందించాలనీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ డిమాండ్ చేశారు.నందిగామ, జగ్గయ్య పేట నియోజకవర్గాల్లో పర్యటించి బాధితులను పరామర్శించారు. సిపిఐ రాష్ట్ర కార్య దర్శి కె.రామకృష్ణ, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ లు పరిశీలించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ వరదను జాతీయ విపత్తుగా ప్రకటించాలని ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రంలో పర్యటించాలని, వరద బాధిత కుటుంబాలకు తక్షణ సాయంగా 20 వేలు తక్ష ణ సహాయం అందించాలనీ కోరారు.అధికారులు సమన్వయ లోపం తోనే వర ద ఉధృతినీ అంచనా వేయలేక ప్రజానీకం స్తంభించింది అని, అన్నారు. నందిగామ కుమ్మరి బజార్ లో నీట మునిగిన పలు కుటుంబాలను నిత్యవసర వస్తువులు సర్టిఫికెట్లు పుస్తకాలు అన్నీ తడిసిపోయాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి కుటుంబానికి 50 కేజీల బియ్యం 25 కేజీల కందిపప్పు ఇతర నిత్యవసర వస్తువులను అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మరణిం చిన కుటుంబాలకు 10 లక్షలు నష్ట పరిహారం చేయాలని, జగ్గయ్యపేట నియో జకవర్గం పెనుగ్రంచిపోలు ముచ్చింతల వద్ద మురారి నాది గండిని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం తో కలసి పరిశీ లించి పంట నష్టాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. వరద వల్ల నష్టపోయి నటువంటి వాణిజ్య పంటలకు ఎకరాకు లక్ష రూపాయలు చొప్పున ఇతర పంటలకు తక్షణసాయంగా 30 వేల రూపాయలు అందజేయాలని డిమాండ్ చేశారు. భూ ఆక్రమనల ఫలితంగానే బుడమేరు వరద ఉధృతి ఏర్పడిరదని చెప్పారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అక్రమాలపై దృష్టి సారించాలని అన్నారు. వరద సహాయక చర్యల్లో సిపిఐ శ్రేణులు పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు, కార్యదర్శి నక్కి లెనిన్ బాబు సిపిఐ సీనియర్ నాయకులు బెల్లంకొండ బ్రహ్మం, సిపిఐ నందిగామ నియోజకవర్గ కార్యదర్శి చుండూరు సుబ్బారావు, పొన్నం నరసింహారావు, కట్ట చామంతి, మన్నే హనుమంతరావు, పేయ్యాల.వెంకటేశ్వరరావు, జి దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రాంతాలలో సీపీఎం బృందం పర్యటన



**నందిగామ, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్:** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భారీగా కురిసిన వర్షాల వల్ల నందిగామ పట్టణంలోని బస్ స్టాండు పక్కన హరిజనవా లో వరదలో మునిగిన ఇళ్లను సిపిఎం బృందం పరిశీలించింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నందిగామ కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ భారీగా కురిసిన వర్షానికి వరదలు నీటి మునిగిన ఇల్లు ప్రజలు సిపిఎం బృందం దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు ప్రధానంగా చదువుకునే పిల్లలు సర్టిఫికెట్లు అన్నీ కూడా వరదకు కొట్టుకుపోయిన అని సిపిఎం బృందంకి తెలిపారు. వరదలు వచ్చి ప్రభుత్వం పునరావస కేంద్రం ఒక్కరోజు పెట్టి తీసేసారు.ఇల్లు మొత్తం కూడా వరద నీరు చేరుకొని బురదగా ఉంది శుభ్రం చేసుకోవటానికి కూడా రెండు రోజులు పడుతుంది మంచినీళ్లు లేవు.భోజనం లేదు ఒక్క ఒక్క రోజులు భోజనం పెట్టి వదిలేశారు.ప్రస్తుతం భోజనం లేక కూడా ఇబ్బంది పడే వాళ్ళు ఇంకా అక్కడ హరిజనవాడలో ఉన్నారు ప్రభుత్వం వాళ్ల ఇల్లు శుభ్రం అయ్యేదా కా భోజనం ప్రభుత్వ ఏర్పాటు చేయాలని.సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. ప్రభుత్వం వరదలో కొట్టకుపోయిన సర్టిఫికెట్లు ఇళ్ల పట్టాలు నష్టం జరిగినా అన్నీ కూడా ప్రభుత్వం పేదలకు అందించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నందిగామ కమిటీ సభ్యులు ఎం శ్రీనివాసరావు,కర్రీ వెంకటేశ్వరావు,గోపి నాయక్,జంగా దామోదర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీరు అందేలా చేయాలి : ఆర్డీఓ రవీంద్ర



**నందిగామ, మేజర్ న్యూస్:** రెవిన్యూ డివిజనల్ అధికారి ఏ.రవీంద్ర నంది గామ మండలం ఐతవరం గ్రామములోని తాగునీరు సరఫరా కేంద్రాలను సం దర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ మండలంలో అన్నీ గ్రామా లకు తాగునీరు అందేలా చేయాలని మండల స్థాయి అధికారులకు ఆదేశిం చారు. ప్రజలు తాగునీరు ఇబ్బంది పడకూడదని, గ్రామాల్లో పారిశుద్ధ్యం కార్య క్రమం నిర్వహించాలని, వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త పడాలని కోరారు.



## ప్రజల దాహార్తిని తీర్చిన గాడిపర్తి శ్రీనివాస్

**నందిగామ, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ :** ప్రజల దాహార్తిని తీర్చిన గోళ్ళ మూడి గ్రామ టిడిపి అధ్యక్షుడు గాడిపర్తి శ్రీనివాసరావు ను గ్రామస్తులు అభి నందనలు తెలిపారు. గత నాలుగు రోజులుగా ఏటిపట్టు గ్రామాలు వరద ముంపునకు గురికావడంతో గ్రామాలు అంధకారంలో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. కరెంటు లేక మొహం కడుక్కోవాలన్న మూతి కడుక్కోవాలి అన్న బోర్లు వేసుకునేందుకు కరెంటు లేకపోవడంలో ప్రజలు అవస్థలు వర్ణనాతీతం.. భారీ వరదల కారణంగా పలుచోట్ల విద్యుత్కు స్తంభాలు నేలకొరకటం విద్యుత్ సమస్య ఎక్కువగా ఉన్నది ఈ నేపద్యంలో గొల్లమూడి గ్రామ టిడిపి అధ్యక్షుడు గాడి పర్తి శ్రీనివాసరావు సొంత నిధులతో గొల్లపూడి నుండి పదివేల లీటర్ల మినరల్ వాటర్ ను రెండు ట్యాంకర్ల ద్వారా ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నియో జకవర్గ పరిధిలోనినందిగామ మండలం గోళ్ళమూడి గ్రామానికి గత మూడు రోజులుగా త్రాగునీటిని అందజేశారు ప్రజలు మంచినీరు కోసం బారులు తీరి ట్యాంకర్ల వద్ద త్రాగునీటిని పట్టుకుంటున్నారు.. ఎటుచూచిన వరద నీరు తప్పి తే తాగేందుకు గ్రామంలో నీరు లేకపోవడంతో తాగటానికి 50 కిలోమీటర్ల దూరం నుండి మినరల్ వాటర్ ను గ్రామ ప్రజలకు అందజేసిన గాడిపర్తిశ్రీని వాసరావుకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

## ఆముదార్లంకకు లాంచీల ద్వారా ఆహారం



**చల్లపల్లి,మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లాలో అంతర్భాగంగా ఉండే చల్లపల్లి మండలం ఆముదార్లంక గ్రామానికి అధికారులు బుధవారం లాంచీల ద్వారా భోజనం తీసుకువెల్లి గ్రామంలోని వరద బాధితులకు అందచేశారు. సుమారు 750 మందికి భోజనం ప్యాకెట్లు, వాటర్ టిన్లు, మంచినీటి ప్యాకెట్లు తీసుకువెళ్లారు. తహసీల్దార్ డి.వనజాక్షి ఆధ్వర్యంలో ఇన్చార్జి డీటీ కృష్ణమోహన్, ఏపీవో రామ్మోహన్ తోపాటు అధికారుల బృందం సహాయక కార్యక్రమంలో పాల్గొన్నారు.




## బ్యాటిల్‌గ్రౌండ్స్ మొబైల్ ఇండియాలో డాల్బీ అట్మోస్

**విజయవాడ మేజర్ న్యూస్ :** లీనమయ్యే వినోద అనుభవాలలో అగ్రగామిగా ఉన్న డాల్బీ లేబొరేటరీస్, డాల్బీ అట్మోస్ ఆడియో ఇప్పుడు, భారతదేశంలోని యువత అత్యంత ఇష్టపడే బ్యాటిల్ రాయల్ గేమ్ బ్యాటిల్‌గ్రౌండ్స్ మొబైల్ ఇండియా (బీజీఎంఐ)లో అందుబాటులోకి వచ్చిందని దాని రూపకర్త అయి న క్రాఫ్టాన్ ప్రకటించింది. బీజీఎంఐ అరేనా లేదా టీమ్ డెత్ మ్యాచ్ మో డ్‌లో, గేమింగ్ అనుభవంలో వాస్తవంలో వినిపించే శబ్దాన్ని అగ్రస్థానంలో ఉంచుతుంది. ఈ భాగస్వామ్యంతో భారతదేశంలోని డాల్బీ అట్మోస్ అందు బాటులో ఉన్న ఆండ్రాయిడ్ మొబైల్ పరికరాల వినియోగదారులు డాల్బీ అ ట్మాస్‌లో బీజీఎంఐని మరింత చక్కగా ఆస్వాదిస్తారు. దీనితో మొబైల్ ప్లేయర్ లు డాల్బీతో తమ అభిమాన గేమ్‌ను మరింత ఎక్కువగా ఇష్టపడతారని క్రా ఫ్టాన్ ఇండియా బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ సెద్దార్థ్ మెర్రోత్రా పేర్కొన్నారు.

## బాధితుల వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలో వరదల వలన ముంపుకు గురైన ప్రాంతాలలోని బాధితులు/ ప్రజల వద్ద నుండి సదరు ఏరియాలలో బోట్‌లను నడిపే వారు డబ్బులు వసూలు చేసిన, పాల ప్యాకెట్లు / ఇతర ఆహార పదార్థాలను అధిక ధరలకు అమ్మిన వారిని అదుపులోనికి తీసుకుని కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ప్రకటన ద్వారా తెలియజేశారు.

## ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలి

ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్:** వరద బాధిత ప్రాంతాల్లో కూటమి ప్రభుత్వం సహాయక చర్యలను ముమ్మరం చేసిందని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.సీఎం చంద్రబాబు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు వరద బాధిత ప్రాంతాల్లో పర్యటిస్తూ సహాయక చర్యల్లో పాల్గొంటున్నారన్నారు. బాధితులను పరామర్శిస్తూ వారికి సాయం చేస్తున్నారని స్పష్టం చేసారు. ఇదిలా ఉంటే.. వాతావరణ శాఖ తాజా కీలక ప్రకటన ప్రకారం. ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేసింది. నేడు రాత్రి, రేపు భారీగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని తంగిరాల సౌమ్య సూచించారు.గ్రామస్థాయి అధికారులు స్థానికంగా అందుబాటులో ఉండి ప్రజలకు అవసరమైన నిత్యావసర సరకు లు సిద్ధం చేసుకుని పంపిణీ చేయాలన్నారు. ఎంపీడీవోలు, తహసీల్దార్లు అ ప్రమత్తంగా ఉంటూ అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే వృద్ధులు, గర్భి ణులు, బాలింతలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, ఆదే శించారు. అవసరమైన మందుల నిల్వలను అందుబాటులో ఉంచాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. విద్యుత్ సమస్యలు ఏర్పడితే వెంటనే పరిష్కరించాలని, వరద సహాయక చర్యలు, ఇతర సంఘటనల సమాచారం సకాలంలో అందించాలన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని తంగిరాల సౌమ్య సూచించారు.

## ముంపు ప్రాంతాల్లో మాజీ ఎమ్మెల్యే మొండితోక పర్యటన



**నందిగామ, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలో కంచల, గనిఅత్కూరు, కొత్తపేట గ్రామాలలో వరదల వలన పంట పొలాలు, నివాసాలు నీట మునిగిన గ్రామాలలో నందిగామ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పర్యటించారు.ప్రజలు పడుతున్న ఇబ్బందులను తక్షణమే పరిష్కరించాలని, ఆహారం తాగునీరు, విద్యుత్ పునరుద్ధరణ, రోడ్లు మరమ్మతులు ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా వరద సహాయక కార్యక్రమాలలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని, ప్రజలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నందిగామ,కంచికచర్ల మండల వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కానూరు ఔటర్ రోడ్డు మరమ్మత్తులు



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు దెబ్బ తిన్న కానూరు ఔటర్ రోడ్డుని కృష్ణా జిల్లా తెలుగురైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ దగ్గర ఉండి మరమ్మతులు జరిపించారు. ఈ కార్యక్రమం లో పీత రాము, దివి మహేష్, చెక్క ఏడుకొండలు, మోపిదేవి కృష్ణా, గమిడి ఇమ్మనీయులు, బొమ్మిడి కొండ, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన డా. సత్యనారాయణ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** గత రెండు రోజులుగా విస్తారంగా కురిసిన వర్షాల నేపథ్యంలో డా. పి.వి.సత్యనారాయణ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ ఆచార్య ఎన్.జి.రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ ఎల్ఏఎం గుంటూరు, డాక్టర్ కే నాగేంద్ర ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఏ ఆర్ ఎస్ మచిలీపట్నం, రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. అధిక వర్షాలు అనంతరం తీసుకోవాల్సిన చర్యలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. హారిక, వ్యవసాయ సహాయకురాలు వ్యవసాయ సహాయకురాలు నాగలక్ష్మి, రైతులు పామర్తి లక్ష్మణ్, గణేష్న రమణ, తలారి రవి గణేష్,ఆకుల రామ్మోహన్రావు, కట్ట సుబ్రహ్మణ్యం,లుక్క బుజ్జి,సుదగాని నాగరాజు పాల్గొన్నారు.

## పవన్ గురించి వాగే వారు సొంత డబ్బు చిల్లిగొవ్వ ఇవ్వలేదు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** పవన్ కళ్యాణ్ కనపడట్లేదు అని అనేవారికి మచిలీపట్నం జనసేన మండల అధ్యక్షులు, పెదయాదర సర్పంచ్ గళ్ళా తిమోతి ముక్కుసూటిగా సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిల్లర వాగుడు వాగే వారు ఏనాడూ సొంత డబ్బు చిల్లిగొవ్వ కూడా ఎవరికీ ఇవ్వలేదని ఎద్దేవా చేసారు. గత ఐదు సంవత్సరాలుగా హెలికాప్టర్ దిగని వైస్ జగన్ ఈ రోజు నోటికొచ్చినట్లు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి వారిరువురు కృష్ణార్జునులాగ రాష్ట్రాన్ని బాగు చేస్తున్నారని కొనియాడారు.

## ప్రభుత్వ కళాశాలల బాలుర వసతి గృహానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేయూత



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నంలో వివిధ పాఠశాలలో చదువుతున్న ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 140 మందికి వసతి గృహం నిర్వహిస్తున్నారు. అయితే విద్యార్థులకు సీలింగ్ ఫ్యాన్లు, దోమతెరలు, ఆర్వో వాటర్ ప్లాంట్, సీసీ కెమెరాలు ఏర్పాటు అవసరమందని మీడియా గ్రూపులో ఇచ్చిన వార్తకు మచిలీపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ బ్యాంకింగ్ ఆఫీస్ స్పందించింది. బుధవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ ఎస్. సుబ్రహ్మణ్యం ఆధ్వర్యం లో బ్యాంక్ సిబ్బంది వసతి గృహం నిర్వాహకులు ఆరు సీలింగ్ ఫ్యాన్లు ఆరు రూములకే కావాల్సిన దోమతెరలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగస్తులు అధికారులు కలిసి ఉచితంగా అందించారు. నిరంతరం బ్యాంకింగ్ రంగం లో ఉండే అధికారులు విద్యార్థులకు కావలసిన అవసరాలను గుర్తించి తక్షణమే సహాయం అందించినందుకు, విద్యార్థులు హాస్టల్ వార్డెన్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ఇండియా ప్రాంతీయ బ్యాంకింగ్ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఆపత్కాలంలో సామాజిక బాధ్యతతో దాతృత్వాన్ని చాటుకోవాలి

### హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్



**గన్నవరం, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ :** ఆపత్కాలంలో సామాజిక బాధ్యతతో దాతృత్వాన్ని చాటుకోవాలని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ అన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఉంగుటూరు మండలం వెల్దిపాడు గ్రామంలో వరద బాధితులకు బుధవారం ఆహార పదార్థాలను అందించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్, అఖిల భారత శ్రీకృష్ణ దేవరాయల సంఘం నేషనల్ కన్వీనర్ సంకాబత్తుల వెంకట్ మాట్లాడుతూ ప్రకృతి విపత్తు వలన ప్రజల గజగజలాడారని వారి జీవనాధారం కూడా అస్తవ్యస్తంగా తయారు అయ్యిందని ఈ క్లిష్టమైన సమయంలో వరద బాధితులకు అండగా నిలవడం అవసరమని ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ప్రకృతి విలయతాండవం వలన ప్రజలు సర్వం కోల్పోయి చాలా ఇబ్బందులు పడుతున్నవారిని మానవత్వంతో సామాజిక బాధ్యతతో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో చేయూతను అందిస్తున్నామని, అవకాశం ఉన్నవారు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి మీ ప్రాంతాల్లో సహకారాలు అందించి మానవత్వాన్ని చాటుకోవాలని వెంకట్ పిలుపునిచ్చారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల్లో నిరంతరం ఉండి అందరికీ సేవలు అందేలా స్వయంగా అత్యద్భుతమైన పర్యవేక్షణ చేస్తున్నారని, ప్రభుత్వ అధికారులు రాత్రి,పగలు తేడా లేకుండా నిరంతరం ప్రజలకు సేవలు చేస్తున్నారని, అంతేకాకుండా మా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ వంటి పలు స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలకు మాటలు చాలవని, వరద బాధితులకు సహాయం చేయడానికి మానవత్వంతో ఎంతోమంది ముందుకు వస్తున్నారని, మనమంతా కలిసికట్టుగా పని చేస్తే విపత్తును ఎదుర్కొవడం కష్టం కాదని వెంకట్ అన్నారు. కష్టకాలంలో వెల్దిపాడు గ్రామ ప్రజలకు ఆహార పదార్థాలు అందించిన హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ కి సర్పంచ్ లాం నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సి.పి.యం జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, జిల్లా అధ్యక్షులు టి.వి.లక్ష్మణ స్వామి, మాజీ యం.పీ.టీ.సి పిల్లి మహేష్ సచివాలయం సెక్రటరీ శేషు, వి.ఆర్.ఓ జోసఫ్ తంబి, సభ్యులు బావిశెట్టి ప్రదీప్, బండి కిషోర్ కుమార్, చందు, చదలవాడ వెంకటేశ్వర రావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపత్కాలంలో సామాజిక బాధ్యతతో దాతృత్వాన్ని చాటుకోవాలి

### కార్నియల్ వ్యాధులు కారణంగానే అంధత్వం, దృష్టిలోపం

### నేత్రదానం పై అపోహలు వీడి ముందుకు రావాలి





**విజయవాడ మేజర్ న్యూస్ :** కార్నియల్ వ్యాధులు ప్రధాన కారణంగా అంధత్వం, దృష్టిలోపం సంభవిస్తున్నాయని తెలిపారు. జాతీయ నేత్రదానం పక్షం సందర్భంగా నగరంలోని కోడి వెంకటాద్రి చౌదరి ప్రాంగణం దరి ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ లో నేత్రదానంపై అవగాహన శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పలమనేరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ హాజరై జ్యోతి ప్రజ్వాలంటూ సదస్సు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ఈ తరహా సదస్సులు ఎంతో ఉపయోగకరమన్నారు. ఎల్వీపిఈఐ నిర్వహించడం శుభ పరిణామన్నారు. ఎల్వీపిఈఐ కార్నియా, యాంటీరియర్ సెగ్మెంట్ స్పెషలిస్ట్ డాక్టర్ అరవింద్ రాయ్ మాట్లాడుతూ కార్నియల్ అంధత్వంపై ప్రజలకు అవగాహన కల్పించడం, దానం, మార్పిడి కోసం ప్రతిజ్ఞ చేయడం కోసం ప్రతి సంవత్సరం ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరకు జాతీయ నేత్రదాన పక్షం జరుపుకుంటారన్నారు. మానవ కార్నియా అనేది కనుపాప, కంటిపాప పూర్వ గదిని కప్పి ఉంచే కంటి యొక్క పారదర్శక ముందు భాగం అని, కంటికి సంబంధించిన ఇన్ఫెక్షన్లు, కంటికి గాయం, విటమిన్ ఎ లోపం, కంటికి సంబంధించిన పుట్టుకతో వచ్చే వ్యాధుల వంటి పోషకాహార లోపం కారణంగా కార్నియా మబ్బుగా మారడంతో కంటికి స్పష్టంగా చూడగలిగే సామర్థ్యం తగ్గిపోతుందన్నారు. ఈ తరహా వ్యాధులకి ఆరోగ్యకరమైన దాత కార్నియా దానానికి ముందుకు వస్తే కార్నియా భర్తీ చేయడం జరుగుతుందన్నారు. మరణించిన దాత యొక్క బంధువులు దానం చేసిన ఆరోగ్యకరమైన దాత కార్నియా మరణించిన ఎనిమిది గంటలలోపు తిరిగి పొందినప్పుడు మాత్రమే ఉపయోగపడుతుందన్నారు. భారతదేశంలో 1.1 మిలియన్ల కార్నియల్ అంధులు ఉన్నారని, కార్నియా మార్పిడితో వారి చూపును పునరుద్ధరించవచ్చునని చెప్పారు. కానీ ప్రస్తుతం సంవత్సరానికి 25,000 మార్పిడి మాత్రమే చేస్తున్నారని, కార్నియల్ కణజాలాల కొరత చాలా ఉందన్నారు. ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్‌లోని ఐ బ్యాంక్ కార్నియల్ కణజాలాల లభ్యత లోనూ, కార్నియల్ అంధత్వాన్ని అధిగమించడంలో తన సేవలో అందిస్తుందన్నారు. ప్రజలు నేత్రదానంపై అపోహలు వీడి దానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# వరద బాధితులకు అండగా తాగునీరు, పాలు, బిస్కెట్లు, ఇతర సామాగ్రి సరఫరా

### జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక వాహనాల్లో విజయవాడకు తరలింపు







**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** విజయవాడ వరద బాధితులకు కృష్ణాజిల్లా అండగా నిలిచింది. విజయవాడలో వరదల కారణంగా కొన్ని రోజుల నుంచి తాగునీరు, ఆహారం కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్న క్రమంలో వారికి అవసరమైన తాగునీరు, పాలు, బిస్కెట్లు, కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలు జిల్లా యంత్రాంగం సిద్ధం చేసి పంపించింది.మంగళవారం రాత్రి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ దీనిపై ఎంపీడీవోలతో ప్రత్యేకంగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో అందుబాటులో ఉన్న వాటర్ బాటిళ్లు, పాలు, బిస్కెట్లు, కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలు సేకరించి విజయవాడ పంపాలని సూచించారు.వాటికి అయిన ఖర్చును చెల్లించి మంగళవారం రాత్రి 8 వాహనాలు, బుధవారం ఉదయం నాలుగు వాహనాలు కలిపి మొత్తం 12 వాహనాల్లో కృష్ణాజిల్లా నుంచి విజయవాడకు పంపించారు. వాటర్ ప్యాకెట్లు 16,100, 300ఎంఎల్ బాటిళ్ళు 4,314, అర లీటరు బాటిళ్ళు 13,023, లీటరు బాటిళ్ళు 4,749 బిస్కెట్ ప్యాకెట్లు 1,46,147, పాల ప్యాకెట్లు 35,790, కొవ్వొత్తులు 44,041, అగ్గిపెట్టెలు 46,785, దోమల చక్రాలు కొనుగోలు చేసి పంపించారు.వీటికి అదనంగా గ్రామీణ నీటి సరఫరా విభాగం వారు వాటర్ ప్యాకెట్లు 2,55,100, 300ఎంఎల్ బాటిళ్ళు 7,704, అర లీటరు బాటిళ్ళు 23,023, లీటరు బాటిళ్ళు 2,40,661 కొనుగోలు చేసి ప్రత్యేక వాహనాల్లో విజయవాడకు తరలించారు.







# ఫుడ్ స్టాక్ పాయింట్‌గా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం









**వరద ప్రాంతాల బాధితులకు వాహనాల ద్వారా సరఫరా**

**విజయవాడ, మేజర్ న్యూస్:** 10 లక్షల ఆహార ప్యాకెట్లు, నాలుగున్నర లక్షలకుపైగా మిల్క్ ప్యాకెట్లు, 10 లక్షల వాటర్ బాటిల్స్ 25 వేలకు పైగా బిస్కెట్లతో పాటు అరటి, బత్తాయి వంటి పండ్లు పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు విజయవాడ, ఎంజీ రోడ్ లోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం నుండి వరద ప్రభావిత ప్రాంతాల బాధితులకు ఆహార పంపిణీ జరుగుతుంది. నగర పరిధిలో ప్రతి ఒక్కరికి ఆహారం అందేలా విజయవాడ నగరపాలక సిబ్బందిని, సెక్రటరీలను, వాలంటీర్లను ప్రతి వార్డులో ఉన్న ప్రతి కుటుంబానికి పంపిణీ. ఆహార పంపిణీకి వెళ్లే వ్యాన్లలో ఆక్టోపస్,గ్రే హ్యాండ్స్ బందోబస్తుతో స్థానిక స్పెషల్ ఆఫీసర్ పర్యవేక్షణలో పంపిణీకి నిరంతరం చర్యలు తీసుకుంటున్నారు.

# వరద బాధితులకు జనసేన బాసట







**రోజంతా ముంపు ప్రాంతాల్లో పర్యటన**

**విజయవాడ నుంచి అవనిగడ్డ వరకు కరకట్ట వెంబడి**

**పునరావాస శిబిరాల సందర్శన**

**వరద బాధితులకు దుప్పట్లు, ఆహారం పంపిణీ**

**శిబిరాల్లో బాధితుల సమస్యలపై ఆరా..**

**వరద నీటిలో ట్రాక్టర్ పై వెళ్లి దుప్పట్ల పంపిణీ**

**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** కృష్ణా నది వరద ముంపు బాధితులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని కృష్ణా జిల్లా జనసేన పార్టీ నాయకులు స్పష్టం చేశారు. వరద నష్టాన్ని తక్షణం అంచనా వేసి నష్టపోయిన పంటలకు పరిహారం అందజేసే ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. బాధితులు ధైర్యంగా ఉండాలంటూ భరోసా ఇచ్చారు. వరద తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో సహాయక చర్యలు ముమ్మరం చేసేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. బుధవారం జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం పెనమలూరు నియోజకవర్గం, పెదపులిపాక నుంచి పామర్రు నియోజకవర్గం మీదుగా అవనిగడ్డ వరకు ఉన్న నీట మునిగిన లంక గ్రామాల్లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్ ఆధ్వర్యంలో పర్యటించారు. పునరావాస శిబిరాల్లో బాధితుల్ని పరామర్శించి వారికి అవసరం అయిన దుప్పట్లు, ఆహారం అందజేశారు. బాధితుల సమస్యలు తెలుసుకుని ఎక్కడికక్కడ యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ రోజంతా పర్యటించారు. అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలో పెడన నియోజకవర్గ నాయకులు దాసరి సత్యనారాయణ సహకారంతో 500కు పైగా దుప్పట్లు బాధితులకు పంపిణీ చేశారు.

ఉదయం కృష్ణానది పరివాహక ప్రాంతమైన కరకట్ట ప్రాంతంలో వరద ముంపు ప్రాంతాల పర్యవేక్షణలో భాగంగా పెనమలూరు నియోజకవర్గం పరిధిలోని పెదపులిపాక గ్రామ పంచాయతీ, శ్రీనగర్ కాలనీలో నీట మునిగిన గృహ సముదాయాలను పరిశీలించారు. పునరావాస శిబిరాల్లో తలదాచుకుంటున్న బాధితులకు దుప్పట్లు, ఆహారం అందించారు. వరద బాధితుల సమస్యలను తక్షణం పురపాలక శాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకువెళ్లారు. వరద తగ్గముఖం పట్టడంతో మోటార్లు ఏర్పాటు చేసి తక్షణం గృహ సముదాయాల మధ్య ఉన్న నీటిని తొలగించే ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పెనమలూరు నియోజకవర్గ ఇంఛార్జ్ ముప్ప రాజా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్, పార్టీ నాయకులు అజయ్ వర్మ ఠాగూర్, నల్లగోపుల చలపతి, సందు పవన్, పేర్ని జగన్, తాటిపూడి గణేష్, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ మేక స్వాతి తేజ, కోయిలాపు రాము, వడ్డే గిరి, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అనంతరం పామర్రు నియోజకవర్గం పరిధిలోని పునరావాస కేంద్రాల్లోని నిర్వాసితులను పరామర్శించారు. శిబిరాల్లో వసతుల కల్పనపై ఆరా తీశారు. ఆహారం, వైద్య సదుపాయాలు సక్రమంగా లేకపోవడాన్ని గమనించి జిల్లా స్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. వరద బాధితులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాల్సిన బాధ్యత యంత్రాంగం పై ఉందని తెలిపారు. తోట్ల వల్లూరు, ఐలూరు తదితర ప్రాంతాల్లో పునరావాస శిబిరాల్లో ఉన్న వరద బాధితులకు తక్షణం తగు సాయం చేయాలని సూచించారు. ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ సూచన మేరకు అవసరం అయితే దాతల సాయం తీసుకుని పునరావాస శిబిరాల్లో ఉన్న బాధితులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఎవరికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా తక్షణం స్థానిక కూటమి నాయకులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పామర్రు ఇంఛార్జ్ తాడిశెట్టి నరేష్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. సాయంత్రం అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని ముంపు ప్రాంతాలు పాత ఎడ్లంక, మోపిదేవి మండలం కె.కొత్తపాలెం కరకట్ట కింద ప్రాంతాలను పరిశీలించారు. పాతఎడ్లంక ఇంకా ముంపులోనే ఉండడంతో ట్రాక్టర్ పై వెళ్లి మరీ బాధితులను పరామర్శించారు. వరద బాధితులకు పెడన నియోజకవర్గ నాయకులు దాసరి సత్యనారాయణ సహకారంతో 400 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. వరద తగ్గుముఖం పట్టిందని, ధైర్యంగా ఉండాలని, ప్రభుత్వం నుంచి తక్షణ సాయం అందేలా స్థానిక శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్ యంత్రాంగాన్ని ఆదేశించినట్టు తెలిపారు. అనంతరం కె.కొత్తపాలంలో కరకట్టల మీద శిబిరాల్లో ఉన్న వరద బాధితులను పలుకరించారు. వారికి దుప్పట్లు అందచేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్, యువ నాయకులు మండలి వెంకటరత్నం(రాజా), పార్టీ నాయకులు దాసరి సత్యనారాయణ, అజయ్ వర్మ ఠాగూర్, నల్లగోపలు చలపతి, సందు పవన్, పేర్ని జగన్, అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.











## 300 కేజీల గంజాయి పట్టివేత

**నందిగామ, మేజర్ న్యూస్ :** కంచికచర్ల పట్టణ శివారు ప్రాం తం 65వ జాతీయ రహదారిపై 300 కేజీల గంజాయిని కంచికచర్ల పోలీ సులు పట్టుకున్నారు. బుధవారం మీడియా సమావేశం నిర్వహించిన నంది గామ ఏసిపి రవి కిరణ్ మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం అటవీ ప్రాంతం నుంచి 300 కేజీల గంజాయిని కొనుగోలు చేసి కారులో ముంబైకి అక్రమంగా తరలిస్తున్నారు ఏసిపి తెలిపారు. గంజాయిని తరలిస్తున్న వ్యక్తి మహారాష్ట్ర, పూణే జిల్లా సోంగాన్ గ్రామానికి చెందిన శుభం దత్తాత్రే భన్ద వాల్కర్ (26) అరెస్టు చేసామన్నారు. నర్సీపట్నంలో కేజీ గంజాయి రూ.3 వేలకు కొనుగోలు చేసి ముంబైలో కేజీ సుమారు రూ.10వేలకు అమ్ముతు న్నారు. గంజాయి 300 కేజీల విలువ రూ.30 లక్షల విలువ ఉంటుందని తెలిపారు. నిందితుడు దగ్గర నుంచి 300గంజాయి, కారు,3సెల్ఫోన్లు, రూ.11500ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు నందిగామ ఏసిపి రవికిరణ్ తెలిపారు.

## వరద బాధితులకు ఆహారము, తాగు నీరు సరఫరా



**గన్నవరం (తేలప్రోలు), సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ :** ఉంగుటూరు మండలంలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు, పైనుంచి వస్తున్న వరదకు కృష్ణా నది పరివాహ ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈ నేపథ్యంలో తేలప్రోలు గ్రామ సర్పంచ్, లాం దిబోరా, లాం ఏబు, నిఖిల్ ఆధ్వర్యంలో గ్రామం నుండి వరద బాధితులకు సుమారు 700 మందికి ఆహారము, తాగునీరు ట్రాక్టర్లో విజయవాడ పరిసర ప్రాంతాల్లోని ముంపు నివాస ప్రజలకు సరఫరా చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లాం దిబోరా మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని తమ వంతు బాధ్యతగా ఆదుకుని సహాయం అందించాలని ఆమె తెలిపారు.

## వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో పునరావాసం పొందుతున్న వరద బాధితులకు చల్లపల్లి శ్రీఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఎంపీడీవో సిహెచ్.చినరాట్నాలు, ఈవోఆర్డీ బూరేపల్లి అశోక్ కుమార్, ఈవో పివి. మాధవేంద్రరావుల చేతులమీదుగా బాధితులకు దుప్పట్లు అందచేశారు. ఆర్యవైశ్యసంఘం అధ్యక్ష, కార్యదర్శులు అన్నవరపు పాండురంగారావు, వరదా హరిగోపాల్, తమ్మన సతీష్కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వరద బాధితులకు సలీం భాష చేయూత సేవలు



**నందిగామ, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్:** ఆకలితో ఉన్నవారికి కడుపు నింపడమే నిజమైన మానవత్వం అని మనం సుప్రీం లెవ్వుట్స్ అండ్ అపార్ట్మెంట్స్ మేనేజంగ్ డైరెక్టర్ సలీం బాషా అన్నారు. గత మూడు రోజులుగా నందిగామ, కొండపల్లి, విజయవాడ పట్టణం లో ముంపునకు గురైన ప్రాంతాలలో భాష ట్రస్టు ద్వారా భోజనాలు, బిస్కెట్స్, వాటర్ బాటిల్స్ అందజేస్తున్నారు. పలు ప్రాంతాలలో భాషా ట్రస్టు సభ్యులకు ముప్పు ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని మునుముందు కూడా అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని భాషా తెలిపారు.

# ప్రతి ఒక్కరికి ఆహారం చేరేలా చర్యలు





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరికి ఆహారం చేరేలా ప్రతి డివిషన్లో ప్రతి సందులో చివరి ఇంటి వరకు ఆహారం వెళ్లిలా చూసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విజయవాడ, ఎంజీ రోడ్ లోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో నుండి వరద ప్రభావిత ప్రాంతాలలో ఆహార పంపిణీ జరుగుతుంది. విజయవాడ నగర పరిధిలో ఉన్న వరద ప్రభావిత ప్రాంతాలకు ప్రతి ఒక్కరికి ఆహారం చేరేటట్టు విజయవాడ నగరపాలక సిబ్బందిని, సెక్రటరీని, వాలంటీర్లని, ప్రతి ఒక్క వార్డులో ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి ఆహారం చేరేటట్టు చర్యలు తీసుకుంటున్నారు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. అందులో భాగంగా ఆహార పంపిణీకి వెళుతున్న వ్యాన్లలో ఒక సెక్రటరీ ఆ వ్యాన్లో ఆహారం పంపిణీకి వెళ్తున్నట్లు, ప్రతి ఒక్క వార్డ్ లో ప్రతి ఒక్క కుటుంబానికి ఆహారం చేరేటట్టు సెక్రటరీ, స్పెషల్ ఆఫీసర్ పర్యవేక్షణలో నిరంతరం చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.



## 1250 హెక్టార్లలో వరిపంట నీటమునక

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** కుండపోత వర్షాలకు చల్లపల్లి మండలంలో 1250 హెక్టార్లలో వరిపంట నీటమునిగినట్లు వ్యవసాయశాఖ అధికారులు గుర్తించారు. ముంపు గ్రామాల్లో మండల వ్యవసాయశాఖ అధికారిణి జి.సాయిసింధు పర్యటించి రైతులకు సూచనలు అందిస్తున్నారు. ఘంటసాల కేవీకే శాస్త్రవేత్తలు, గుంటూరు లాం ఫాం డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా. సత్యనారాయణ తదితరులు మంగళాపురం గ్రామంలో పర్యటించి పంట నష్టం పరిశీలించారు. కృష్ణానదికి వరదనీటి విడుదల జరుగుతున్న నేపథ్యంలో మురుగు కాల్వలు ఎగదట్టి ఉండటంతో ఇంకా మంగళాపురం, మాజేరు గ్రామాల్లో వరిచేలల్లో నీరు పూర్తిగా బయటకు వెళ్లలేదు. మండల పరిధిలో ప్రధానంగా మంగళాపురం, మాజేరు గ్రామాల్లో వరి నీటమునిగింది. పాగోలు, మేకావారిపాలెం, లక్ష్మీపురం తదితర గ్రామాల్లోనూ వరి నీటిముంపుకు గురికాగా, పలుచోట్ల క్రమేపీ ముంపులోంచి బయటపడింది.పొలాలను పరిశీలించి రైతులకు నీరు తీసిన వెంటనే 20 కిలోల యూరియా 10 కిలోలు పొటాష్ చల్లుకోవాలని తెగుళ్ల భారీ పడకుండా రెండు గ్రాములు కార్బన్డజం మాన్ కోసం మొక్క తడిచేలాగా పిచి కర్రీ చేయడం ద్వారా ఉపయోగముంటుందని తెలిపారు

## మంచినీటి సరఫరా పర్యవేక్షించిన కమిషనర్



**నందిగామ, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ :** పురపాలక సంఘం పరిధిలో నివసించుచున్న ప్రజలకు పట్టణములో కురుస్తున్న భారీ వర్షముల వలన వరదల వలన మంచినీరు సరఫరా చేయు ప్లాంటు, మోటార్లు తిరిగి కొంత మేరకు పునరుద్ధరణ చేశారు. మంచి నీటిని వరద ప్రభావిత ప్రాంతాలలో (1,7,9,17,19 వార్డులలో) ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయుట జరుగుచున్నది అని మునిసిపల్ కమీషనర్ ఈ.వి రమణ బాబు తెలిపారు. ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయు నీటిని మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కమీషనర్ వారి సమక్షంలో ఆర్ సి క్లోరిన్ టెస్టు నిర్వహించుట, వరద ప్రభావిత ప్రజలతో చర్చించారు.పట్టణ ప్రజలు పజాప్రతినిధులు అందరూ తిరిగి పూర్తి మంచినీటి సరఫరా పునరుద్ధరణ కార్యక్రమము పూర్తి అగునంత వరకు సహకరించవలసినదిగా కోరుచున్నాం. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఫణి శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ 2024 సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బీజేపీ 2024 నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం స్థానిక ఈశ్వర్ రెసిడెన్సిలో జిల్లా అధ్యక్షులు గుత్తికొండ రాజబాబు ఆధ్వర్యంలోజరిగింది ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తపన చౌదరి పాల్గొన్నారు. కృష్ణాజిల్లా మొదటి సభ్యత్వం బిజెపి సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పంతం వెంకట గజేంద్ర రావుకు వారి చేతుల మీదుగా అందజేశారు బిజెపి సిద్ధాంత ప్రకారం ప్రతి 6 సంవత్సరాలకు ఒకసారి సాధన సభ్యత్వం 3 సంవత్సరం కి ఒకసారి క్రియాశీల సభ్యత్వం తప్పనిసరిగా తీసుకోవాలి, ఆ భాగంగా దేశవ్యాప్తంగా ఈనెల 2న నరేంద్ర మోడీ జాతీయ అధ్యక్షులు నడ్డా చేతుల మీదగా సభ్యత్వం తీసుకొని ప్రారంభించారు. మన కృష్ణాజిల్లా నుండి పెద్ద సంఖ్యలో రోజు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అందరూ చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తపన చౌదరి కోరారు.

## వరద బాధితులను పరామర్శించిన గన్నవరం బార్ అసోసియేషన్ సభ్యులు



**గన్నవరం (ఉంగుటూరు), సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్:** ఉంగుటూరు మండలంలోని వరద ముంపుకు గురైన గ్రామాల బాధితులను గన్నవరం బార్ అసోసియేషన్ సభ్యులు బుధవారం పరామర్శించారు. వెల్దిపాడు, ఎలుకపాడు, ఆముదాలపల్లి గ్రామాల్లో వరద బాధితులను పరామర్శించి, ముంపును పరిశీలించారు. బాధితులకు తమ బార్అసోసియేషన్ అండగా ఉంటుందని, సాయం కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆర్ ప్రకాష్ రావు, ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్స్ అమర్తల సోమేశ్వరరావు, నల్లమోతు రమేష్, గ్రామ సర్పంచ్ పోలిమెట్ల శ్రీరామ్ (నాని )మాజీ సర్పంచ్లు మున్నంగి నిరీక్షణరావు, అజ్మీర వెంకటేశ్వరరావు, పొద్దుటూరు రవికుమార్ నాయకులు కుక్కమళ్ళ జాన్ లివింగ్ స్టన్, పులపాక సుగుణ రావు పాల్గొన్నారు.








# ముంపు ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికి ఆహారం అందిస్తున్న పోలీసు సిబ్బంది

### సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న డి.జి.పి., ఇతర పోలీసు ఉన్నతాధికారులు







**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** గత నాలుగు రోజులుగా విజయవాడ నగరంలో నీట మునిగిన ప్రాంతాలలోని ప్రజలందరికి ఆహారం, తాగు నీరు అందాలనే ఉద్దేశంతో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద నుండి వాహనాల ద్వారా ఆహారం, తాగు నీరు వరద ప్రాంతాలలలోని బాధితులందరికి అందెలా చేయాలని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి వారి ద్వారా అందరికి అందేలా చేయడమే ముఖ్య లక్ష్యంగా సహాయక చర్యలను చేపట్టడం, ప్రజలను రక్షించి పునరా వాసానికి తరలించే సహాయక చర్యలలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా ఉండేవిధంగా కమాండ్ కంట్రోల్ నుండి డ్రోన్ కెమెరాల ద్వారా రాష్ట్ర డి.జి.పి., ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు సిబ్బందికి తగిన ఆదేశాలు, సూచనలు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం, పోలీస్ శాఖ, ఇతర శాఖల సహకారంతో అన్ని రకాల సహాయక చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసారు.

# వరదల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

### సీపీఎం పార్టీ డిమాండ్




**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 04, మేజర్ న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన పంటలను, ఆస్తి నష్టాన్ని తక్షణమే అంచనావేసి నష్టపరిహారాన్ని రైతులు, కౌలు రైతులు, వరద బాధితులను ఇచ్చి ఆదుకోవాలని సిపిఎం పార్టీ మండల నాయకులు షేక్ గౌస్ మియా, కోటా రవికుమార్, దంతాల నరేంద్ర కోరారు. మండలంలోని బలుసుపాడు, అన్నవరం, రెడ్యా నాయక్ తండా, బుధవాడ గ్రామాలలో సిపిఎం పార్టీ బృందం బుధవారం వరదల వలన నష్టపోయిన పంటలను, వరదల్లో కొట్టుకుపోయిన రోడ్లను, బ్రిడ్జిలను పరిశీలించారు. అనంతరం వరదల వల్ల నష్టపోయిన బాధితులకు నష్టపరిహారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రెడ్యా నాయక్ తండా గ్రామానికి విచ్చేసిన తహసిల్దార్ నాగరాజు మండల అభివృద్ధి అధికారి రమేష్ బాబులను వరదల పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వరదల వల్ల కలిగిన నష్టాన్ని అంచనా వేసి బాధితులకు నష్టపరిహారం అందజేయాలని కోరుతూ పట్టణంలోని తహసిల్దార్ నాగరాజు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా వచ్చిన వర్షాలకు పంటలతో పాటు గ్రామాల్లో ఇండ్లు పూర్తిగా కొట్టకపోవడం, కొన్ని ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి అంతేకాకుండా గ్రామాల్లో మేకలు, గొర్రెలు, పశువులు సైతం వరదల్లో కొట్టుకుపోయాయని, గ్రామాల్లో, పంట పొలాల్లో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు దెబ్బతిన్నాయని దీనితో రెడ్యా నాయక్ తండా, బూదవాడ, అన్నవరం గ్రామాల్లో విద్యుత్ సరఫరా, తాగునీటికి తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని, వరదల వలన గ్రామాల్లోని రోడ్లు, బ్రిడ్జిలు దెబ్బతినయని దీంతో కొన్ని గ్రామాలకు రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వరదల వలన దెబ్బతిన్న పంట పొలాలు, ఏటిపట్టు గ్రామాలలో భూములు సైతం కోత కు గురై లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లిందని తక్షణమే అధికారులు స్పందించి పంట, ఆస్తి నష్టపరిహారాన్ని అంచనా వేసి బాధితులకు నష్టపరిహారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కోటా కృష్ణ, జె వెంకటరావు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా ఉంటా..



**జగ్గయ్యపేట,సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ :** మండలంలోని జయంతిపురం ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య చొరవతో యుద్ధ ప్రాతిపతన వరద నీరు తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మూడు నుంచి నాలుగు అడుగుల నీరు నిలిచి ఇల్లలోంచి బయటికి రాలేని పరిస్థితులలో కాలనీవాసులు సమాచారాన్ని ఎమ్మెల్యే కు తెలియజేశారు. వెంటనే ఆ ప్రాంతానికి వెళ్లిన తాతయ్య వరద నీరు తొలగించడానికి అడ్డంకిగా ఉన్న రోడ్డును జెసిబి ద్వారా గండి కొట్టించి నీరు బయటకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలనీ, ప్రజలకి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. గత మూడు రోజులుగా వారికి భోజన ఆహార పదార్థాలను ఎమ్మెల్యే తాతయ్య సహకారంతో అందిస్తున్నారు. కాలనీవాసులు తాతయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొరారు సత్యనారాయణ ప్రసాద్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, మాజీ ఎంపీటీసీ లు బండ్ల జాన్ ప్రకాష్, ఇస్లావతు శ్రీను, పల్లెబోయిన నాగరాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే

**పెనుగంచిప్రోలు,సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ :** మండలంలోని అనిగండ్లపాడు గ్రామంలో స్థానిక నేతలతో, అధికారులతో కలిసి వరద ముంపు ప్రాంతాలను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నష్టపోయినటువంటి వరద బాధితులకు అధికారులతో అంచనాలు వేసి నష్టపరిహారం అందేలా చేస్తామని హామీ ఆయన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, ముల్లంగి రామకృష్ణారెడ్డి, కొరారు సత్యనారాయణ ప్రసాద్, కట్టా వెంకట నరసింహారావు, పొందూరి వెంకటేశ్వరరావు, తొట్టెంపూడి మురళి, పొందూరి చంద్రశేఖర్, కొల్ల శ్రీనివాసరావు, జనార్ధన్, ఉన్నం మనోహర్, తోట గోపి, గ్రామ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరిని ప్రభుత్వం తరుపున ఆదుకుంటాం




**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల వలన దెబ్బతిన్న ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ హామీ ఇచ్చారు. మండలంలోని బూదవాడ గ్రామంలో పాలేరు వరద వల్ల నష్టపోయిన ప్రాంతాన్ని పర్యటించి గ్రామస్తులను పరామర్శించి తాతయ్య బాధితుల నుంచి వివరాలు సేకరించారు. గడిచిన 50 సంవత్సరాల్లో ఇలాంటి విపత్తు ఎప్పుడు చూడలేదని పేర్కొన్నారు. గ్రామంలో వరద వల్ల పూర్తిగా నష్టపోయిన గృహాలు, పంట పొలాలు, రహదారులు వంటి వాటికీ ప్రభుత్వం దాదాపు పూర్తి స్థాయిలో పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. కట్టుబట్టలతో ఉన్నవారికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. గ్రామానికి వచ్చే రెండు రహదారులు పూర్తిస్థాయిలో ధ్వంసం కావడంతో వెను వెంటనే మరమ్మత్తులు చేసే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. వరదలు వల్ల గ్రామానికి గడిచిన వారం రోజుల నుంచి విద్యుత్ సరఫరా లేకపోవడంతో ఆయా శాఖ వారిని వెంటనే విద్యుత్ సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని, వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొరారు సత్యనారాయణ ప్రసాద్, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు,గడ్డం హుస్సేన్ (ఏసుబాబు), శీలం లక్ష్మయ్య, మైలా రమణ రెడ్డి, బాలాజీ, సోమ్లా నాయక్, బుజ్జి బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వరదల్లో సహాయం అందించడంలో..

# రాపిడో బృందాల ప్రయత్నాలను అభినందించిన సీఎం చంద్రబాబు






**విజయవాడ, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ :** తీవ్ర వరదలతో విజయవాడ అతలాకుతలం అవుతుండగా, రద్దీగా ఉండే నగరాన్ని స్తబ్దంగా ఉంచిన తరుణంలో, రాపిడో ఉద్యోగులు ఆశాజ్యోతులుగా ఉద్భవించి, నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో రెస్క్యూ, సహాయక చర్యలను ముందుకు తీసుకువెళ్లారు. గత 2-3 రోజులుగా కొనసాగుతున్న వరదల కారణంగా చాలా మంది నివాసితులు తమ ఇళ్లలో చిక్కుకుపోయారు. కనీస అవసరాలు పొందేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సంక్షోభానికి ప్రతిస్పందనగా, స్థానిక అధికారులు, నివాసితులకు సహాయం చేయడానికి రాపిడోస్ విజయవాడ బృందం ముందుకు వచ్చింది. ఈ బృందం రెస్క్యూ ఆపరేషన్లు నిర్వహించింది, తీవ్రమైన వరదల వల్ల ఎక్కువగా నష్టపోయిన వారికి అవసరమైన సామాగ్రిని పంపిణీ చేసింది. కార్యకలాపాలతో నిండిన శక్తివంతమైన వీధులకు ప్రసిద్ధి చెందిన నగరం, ఇప్పుడు నీటిలో మునిగిపోయింది, అనేక నివాస ప్రాంతాలు జలమయమయ్యాయి. సాంప్రదాయిక రవాణా మార్గాల ద్వారా ప్రవేశించలేవు. అసాధారణమైన ధైర్యం, కమ్యూనిటీ స్ఫూర్తిని ప్రదర్శిస్తూ, రాపిడో ఉద్యోగులు ఒంటరిగా ఉన్న నివాసితులను చేరుకోవడానికి వరదలు ఉన్న వీధుల గుండా నావిగేట్ చేస్తున్నారు. పెరుగుతున్న నీటి మట్టాలు ఆహారం, స్వచ్ఛమైన నీరు, ఇతర ముఖ్యమైన వనరులకు ప్రాప్యతను నిలిపివేసిన ప్రాంతాలలో వారి ప్రయత్నాలు కీలకమైనవి. రాపిడో బృందం వారి ఇళ్లలో చిక్కుకుపోయిన కుటుంబాలకు ఆహార ప్యాకెట్లు, నీటిని పంపిణీ చేయడానికి అవిశ్రాంతంగా పని చేస్తోంది, ఈ సవాలు సమయంలో ప్రాథమిక మనుగడ అవసరాలను తీర్చేలా చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు నగర పరిస్థితిని అంచనా వేస్తున్నప్పుడు. ర్యాపిడో బృందం ప్రాణాలను కాపాడేందుకు ఎంతో శక్తితో పని చేయడాన్ని ఆయన చూశారు, విజయవాడ వాసులు ఎదుర్కొంటున్న కష్టాలను తగ్గించడంలో వారి కృషి యొక్క గణనీయమైన ప్రభావాన్ని గుర్తించి, వారి స్వచ్ఛంద సేవ కోసం రాపిడో బృందాన్ని బహిరంగంగా ప్రశంసించారు. ఈ బృందం స్థానిక అధికారులతో సన్నిహితంగా సమన్వయం చేసుకుంటూ, ప్రాణాలను కాపాడేందుకు విజయవాడలో రెస్క్యూ కార్యకలాపాలను నిర్వహిస్తోంది. వరదల తర్వాత బాధిత నివాసితులు ఎదుర్కొంటున్న తక్షణ కష్టాలను తగ్గించడానికి సహాయక కార్యకలాపాలు ప్రాథమిక వనరుల పంపిణీకి ప్రాధాన్యతనివ్వడం అత్యవసరం కాబట్టి, ఈ సంక్షోభ సమయంలో సమాజంలోని ప్రజలు తమ తోటి జీవులకు సహాయం చేయడానికి కలిసి రావాల్సిన అవసరం ఉంది.

# తగ్గిన వరద..పంటలకు మాత్రం పూర్తినష్టమే

**చల్లపల్లిమేజర్ న్యూస్ :** కృష్ణానదికి వరద ఉధృతి తగ్గింది. నాలుగు లక్షల క్యూసెక్కుల కంటే తక్కువగా వరద విడుదల జరుగుతుండటంతో క్రమేపీ వరద నీటిమట్టం తగ్గుతోంది. కొన్నిచోట్ల పంట పొలాల్లో పూర్తిగా నీరు వెనక్కి వెళ్లిపోగా, కొన్నిచోట్ల కొంతమేర చేలల్లో ఇంకా నీరు నిలిచే ఉంది. చల్లపల్లి మండలం రాముడు పాలెంలో పుష్కరఘాట్ ఇంకా మునిగే ఉంది. మహిమాన్విత శైవక్షేత్రం నడకుదురు శ్రీపృధ్వీశ్వ రక్షేత్రం వెళ్లే రహదారి వరద ముంపు నుంచీ బయటపడింది. నదీ పరీవాహక ప్రాంతాల్లోని వాణిజ్య పంటలు ముంపు నుంచీ కొంతమేర బయటపడినప్పటికీ పంటలు పూర్తిగా నష్టపోయినట్లేనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పసుపు, కంద, అరటి, కూరగాయలు, మొక్కజొన్న పంటలు, మల్బరీ తోటలు, పట్టుపురుగుల షెడ్లు వరదకు నీటమునిగి దెబ్బతిన్నాయి.




# ప్రతి ఒక్కరికి ఆహారం చేరేలా చర్యలు

## ఆహార పంపిణీ ఏర్పాట్లు పర్యవేక్షించిన ఎమ్మెల్యే



**గన్నవరం, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ :** వరద ప్రభావిత ప్రాంతాల బాధితులు ప్రతి ఒక్కరికీ ఆహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం విస్తృతంగా సహాయక చర్యలను చేపడుతోంది. ఆహారం మంచినీరు బాధితులకు అందజేసేందుకు అదనపు సిబ్బందిని కేటాయిస్తూ వాహనాల ద్వారా సరఫరా చేస్తోంది. వరద బాధితులకు ఆహారం, నీరు అందించేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. దాతలు తీసుకొచ్చిన ఆహారాన్ని ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో రిజిస్ట్రేషన్ చేసుకొని, ఎక్కడ అవసరం ఉందో ఆయా ప్రాంతాలకు వాహనాల్లో తరలిస్తున్నారు. బుధవారం మంత్రులు కొల్లు రవీంద్ర, పొంగూరు నారాయణ, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ లతో కలసి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు దగ్గరుండి ఆహారం పంపిణీని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా లక్షలాది మంది వరద బాధితులకు ఆహారాన్ని పంపిణీ చేశామన్నారు. అనుకోని విపత్తు వచ్చినప్పుడు సహాయం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒకరిపైన ఉంటుందని అన్నారు. వరదలో చిక్కుకున్న చివరి వ్యక్తి వరకు ఆహారాన్ని అందించే బాధ్యత తమ ప్రభుత్వానిదే అన్నారు. దాతలు, ధార్మిక సంస్థలు కూడా పెద్ద ఎత్తున ముందుకు ఆహారాన్ని పంపిస్తున్నారన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతోనే ఇవన్నీ సక్రమంగా సాగుతున్నాయని చెప్పారు. రాజకీయ విమర్శలకు ఇది సరైన సమయం కాదన్న యార్లగడ్డ వీలైతే ప్రజలకు సహాయపడాలని, సహాయం చేసే వాళ్ళ పై నిందలు వేయకూడదని హితవు పలికారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా లక్షలాది మంది వరద బాధితులకు ఆహారాన్ని పంపిణీ చేశామన్నారు. అనుకోని విపత్తు వచ్చినప్పుడు సహాయం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒకరిపైన ఉంటుందన్నారు. వరదలో చిక్కుకున్న చివరి వ్యక్తి వరకు ఆహారాన్ని అందించే బాధ్యత తమ ప్రభుత్వానిదే అన్నారు. దాతలు, ధార్మిక సంస్థలు కూడా పెద్ద ఎత్తున ముందుకు ఆహారాన్ని పంపిస్తున్నారన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతోనే ఇవన్నీ సక్రమంగా సాగుతున్నాయని చెప్పారు. రాజకీయ విమర్శలకు ఇది సరైన సమయం కాదన్న యార్లగడ్డ వీలైతే ప్రజలకు సహాయపడాలని, సహాయం చేసే వాళ్ళ పై నిందలు వేయకూడదని హితవు పలికారు.



సీఎం సహాయనిధికి

# జేఏసీ నేతలు ఒక్కరోజు బేసిక్ పే విరాళం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఏపీ ఉద్యోగులు వరద బాధితుల సహాయార్థం భారీ విరాళం ప్రకటించారు. తమ ఒకరోజు వేతనాన్ని వారు విరాళంగా ఇచ్చారు. ఏపీ ఎన్జీవో జేఏసీ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 120 కోట్ల విరాళం అందించింది. ఈ మేరకు ఏపీ ఎన్జీవో నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఏపీ ఎన్జీవో జేఏసీని అభినందించారు. వరద బాధితులను ఆదుకునేందుకు అన్ని రంగాల వరకు ముందుకు వస్తున్నారని తెలిపారు. వరద బాధితులకు ఎలాంటి లోటు రాకుండా చూసుకుంటామని స్పష్టం చేశారు. సీఎంను కలిసిన వారిలో రాష్ట్ర జేఏసీ నేతలు రాష్ట్ర జేఏసీ చైర్మన్ ఎన్జీవో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కేవీ శివారెడ్డి, సెక్రటరీ జనరల్ పి హృదయ రాజు, ఏపీ యుటిఎఫ్ అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు, ఎస్ టి యు ప్రధాన కార్యదర్శి రఘునాథ రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ ఏ.విద్యాసాగర్, క్యాపిటల్ సిటీ అధ్యక్షులు నాగభూషణం, రాష్ట్ర ఎన్జీవో నాయకులు జగదీష్, రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు, ప్రభుదాసు, పిపి ఓ ఉద్యోగుల అధ్యక్షుడు హరినాథ్ బాబు, గ్రామ సచివాలయ ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు జానీ భాష, పబ్లిక్ సెక్టార్ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర సంఘ అధ్యక్షుడు ఏ.సాంబశివరావు, పంచాయతీరాజ్ డిప్లమా ఇంజనీర్స్ రాష్ట్ర అధ్యక్షులు రవీంద్ర, అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వేణుమాధవ్ తదితర జేఏసీ నేతలు అందజేశారు.

## వరద బాధితులకు మైత్రీ సాయం



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరదలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న విజయవాడ పరిసర ప్రాంతాల ప్రజల సహాయార్థం మచిలీపట్నం నుండి మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 1000 మంది ప్రజలకు సరిపడా 50 వేల రూపాయల విలువ గల ఆహార పదార్థాలు రైస్,పాలు, బ్రెడ్,పండ్లు, బిస్కెట్ పాకెట్స్, తాగునీరు మొదలైన వస్తువులు తీసుకుని ఫౌండేషన్ బృందం తోట్లవల్లూరు మండలం లంక గ్రామాలకు వెళ్లి వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బండి రామకృష్ణ పాల్గొని పచ్చ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. మైత్రి ఫౌండేషన్ ద్వారా వరద బాధితులకు సాయం అందించడం చాలా గొప్ప విషయం అని గతంలో కూడా మైత్రి ఫౌండేషన్ అనేక రకాలుగా సేవలందించిన విషయం గుర్తు చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రతీ ఒక్కరూ తమకు తోచిన విధంగా సహాయసహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మైత్రి ఫౌండేషన్ అధ్యక్షులు వేణుకుమార్, గౌరవ అధ్యక్షులు వరప్రసాద్, కార్యదర్శి రాధాకృష్ణ, కోశాధి కారి శ్రవణం శివ, సహకార్యదర్శి రమాదేవి, సభ్యులు కనకరాజు, చెంచయ్య, ప్రసాద్,దీప్తి, వక్కంటి రమాదేవి, అనిల్, శేషు, మోబిన్ పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు: ఎస్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999